# ఆరోగ్య రంగంలో డాక్టర్ మురళీ నాయక్‌కు కీలక బాధ్యతలు

**• టీపీసీసీ డాక్టర్స్ సెల్ అడ్వైజర్‌గా నియామకంపై హర్షం • ప్రజా సేవకు దక్కిన గౌరవమని పేర్కొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పత్తిపాక తిరుపతి చారి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మే 25:** మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ ను టీపీసీసీ డాక్టర్స్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ విభాగం అడ్వైజర్‌గా నియమించడం పట్ల నెల్లికుదురు మండల కేంద్రంలోని రాజుల కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ నెల్లికుదురు విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పత్తిపాక తిరుపతి చారి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా మురళీ నాయక్ ప్రత్యేక గుర్తింపు సాధించారని తెలిపారు. పార్టీ పట్ల నిబద్ధతతో పాటు ప్రజా సేవలో నిరంతరం కృషి చేస్తున్న నాయకత్వానికి ఈ కీలక బాధ్యతలు దక్కడం మహబూబాబాద్ జిల్లాకు గర్వకారణమన్నారు. డాక్టర్ మురళీ నాయక్ నాయకత్వంలో రాష్ట్రంలో వైద్య సేవలు మరింత బలోపేతం అవుతాయని, ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు చేరువయ్యే అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

# అలీ తలాబ్‌ను కాపాడండి: మురుగుకూపంగా మారిన చెరువు

**తక్షణ చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమం తప్పదు: ఎంసీపీఐయూ కన్వీనర్ ఇక్రాన్ షేక్ హెచ్చరిక**

**దుర్వాసన, దోమల బెడదతో అల్లాడుతున్న స్థానికులు..**

**పురపాలక అధికారులకు వినతిపత్రం**






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మే 25:** హైదర్‌నగర్ విభాగం (డివిజన్)-243 పరిధిలోని చారిత్రాత్మక 'అలీ తలాబ్' చెరువు కాలుష్య కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతోంది. చెరువులోకి మురుగు నీరు భారీగా చేరుతుండటంతో నీరంతా రంగుమారి, తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. ఈ సమస్యపై స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం నాడు ఎంసీపీఐయూ కూటమి కన్వీనర్ ఇక్రాన్ షేక్ ఆధ్వర్యంలో స్థానికులు నగరపాలక సంస్థ ఉప కమిషనర్‌ను కలిసి చెరువు దుస్థితిని వివరిస్తూ ఒక వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ ఇక్రాన్ షేక్ మాట్లాడుతూ... అలీ తలాబ్ చెరువు ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ముఖ్యమైనదని, కానీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అది కాస్తా మురుగుకూపంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు చుట్టుపక్కల ప్రాంతాల్లో భరించలేని దుర్వాసన వ్యాపిస్తోందని, దోమల బెడద విపరీతంగా పెరిగిపోయిందని మండిపడ్డారు. దీనివల్ల స్థానికంగా ఉన్న చిన్నారులు, వృద్ధులు అంటువ్యాధుల బారిన పడుతూ తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు "వెంటనే అధికారులు స్పందించి, చెరువులోకి వచ్చే మురుగు నీటిని శుద్ధీకరణ కేంద్రం (ఎస్టీపీ) లైన్‌లోకి మళ్లించాలి. యుద్ధప్రాతిపదికన అలీ తలాబ్‌ను ప్రక్షాళన చేసి రక్షించాలి. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు తక్షణ చర్యలు చేపట్టకపోతే, స్థానిక ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు, ప్రజా ఉద్యమం చేపడతాం. ఇక్రాన్ షేక్, ఎంసీపీఐయూ కన్వీనర్ చెరువు రక్షణ కోసం సాగుతున్న ఈ పోరాటానికి స్థానిక ప్రజల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. నాయకులు, స్థానికులు శ్రీధర్ పంతులు, రవి, గిరి, శ్యామ్ గౌడ్, ముస్తఫా, జాంగిర్, గౌస్, ఇమ్రాన్ తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం: శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మే 25:** కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని పర్వతగిరి గ్రామంలో చైతన్య గ్రామ మహిళా సంఘం నూతన వివో బిల్డింగ్ కు శాస సభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఈ యొక్క కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలను అభివృద్ధి పదంలో నడిపించడానికి గాను అదేవిధంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే విధంగా అడుగులు వేస్తుందన్నారు. మరి ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వంలో మరి మహిళలకు మొట్టమొదట ప్రాధాన్యత ప్రాధాన్యత ఇస్తూ మహిళలకు వడ్డీ లేని రుణాలనిస్తూ మరి ముందుకు వారిని నడిపిస్తూ ప్రోత్సహిస్తున్నటువంటి ఏకైక ప్రభుత్వం మరి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనే కొనియాడారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి గ్రామ సర్పంచ్ చల్ల అనిత వెంకటేశ్వర్లు , అదేవిధంగా ఉప సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు మెంబర్లు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబంధిత ప్రభుత్వ అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలి






**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మే 25:** శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని గూడూరు సిఐ వినయ్ కుమార్ కోరారు. జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఆదేశాల మేరకు గూడూరు సీఐ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై గిరిధర్, పోలీస్ సిబ్బంది కలసి గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో సోమవారం "కమ్యూనిటీ కాంటాక్ట్" కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టిన పోలీసులు సుమారు 180 ఇండ్లు, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల సమయంలో సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 15 వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా అక్రమంగా నిల్వ ఉంచిన 80 కిలోల నల్ల బెల్లం, 25 లీటర్ల గుడుంబా, 20 కిలోల పట్టిక, 08 బీర్ బాటిళ్లు, 01 ఫుల్ లిక్కర్ బాటిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే సుమారు 380 లీటర్ల బెల్లం ఊటను అక్కడికక్కడే ధ్వంసం చేసినట్లు తెలిపారు. స్వాధీనం చేసిన వస్తువులకు సంబంధించి బాధ్యులపై కేసులు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. తనిఖీల అనంతరం గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారణ, గంజాయి దుష్ప్రభావాలు, సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. గ్రామాలలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. గ్రామ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా, గంజాయి విక్రయాలు, గుడుంబా తయారీ, ఇతర అసాంఘిక కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలలో సర్కిల్ ఫోర్స్, టీజీఎస్పీ, ఏఆర్ ఫోర్స్ సిబ్బందితో కలిపి మొత్తం 56 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ సమావేశం

**తొలి అక్షరం/రామన్నపేట మే 25:** తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు విద్య, ఉద్యోగ రంగాలలో 9 శాతం రిజర్వేషన్లు అమలవుతున్న విషయం విధితమే. ఈ రిజర్వేషన్లు అట్టడుగులో ఉన్న మన జాతి బిడ్డలకు సంపూర్ణంగా అందే దిశగా లిపద్మశ్రీ మందకృష్ణ మాదిగ లిగో టు విలేజ్ అనే కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రామన్నపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ గత30 సంవత్సరాలు ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వం లో అనేక ఉద్యమాలు చేసి వర్గీకరణ సాధించామని, ఇప్పుడు ఆ వర్గీకరణ ఫలాలు మాదిగ విద్యార్థులు అందిపుచ్చుకోవాలని, అందుకోసం మాదిగ విద్యార్థులను చైతన్య పరచడం కోసం మందకృష్ణ మాదిగ గో టూ విలేజ్ అనే కార్యక్రమాన్ని చేపట్టాడని అన్నారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలను నిర్మించే ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ దిమ్మెలు నిర్మించాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఈర్లపల్లి మల్లయ్య మాదిగ, కక్కిరేణి పాపయ్య మాదిగ, జిల్లా కార్యదర్శి నల్ల స్వామి మాదిగ, టౌన్ ప్రెసిడెంట్ బొడ్డు శంకర్ మాదిగ, మేడి శంకర్ మాదిగ, కక్కిరేణి శంకర్ మాదిగ, నల్ల సాయిలు, దేశపాక నరసింహలు పాల్గొన్నారు.

# తండాలో గుడుంబా గూటిపై పోలీసుల మెరుపు దాడులు

**• ధర్మ తండాలో 50 లీటర్ల గుడుంబా స్వాధీనం.. 1000 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం • ఎస్పీ శబరీష్ ఆదేశాలతో ప్రత్యేక నిఘా.. ఎస్సై చిర్ర రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆపరేషన్ • గుడుంబా తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తప్పవు పోలీసు**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మే 25:** ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే నిషేధిత గుడుంబా తయారీ, రవాణా, విక్రయాలపై పోలీసు శాఖ ఉక్కుపాదం మోపుతోంది. జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు కొనసాగుతున్న ప్రత్యేక నిఘాలో భాగంగా నెల్లికుదురు పోలీసులు ధర్మ తండాలో మెరుపు దాడులు నిర్వహించి భారీగా గుడుంబా నిల్వలను ధ్వంసం చేశారు. నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసు బృందం మండలంలోని శివారు ధర్మ తండాలో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ఈ దాడుల్లో రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన సుమారు 50 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోవడంతో పాటు, గుడుంబా తయారీ కోసం నిల్వ ఉంచిన 1,000 లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించి అక్కడికక్కడే ధ్వంసం చేసినట్లు పోలీసులు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న గుడుంబా, బెల్లం పానకం విలువ సుమారు రూ.30 వేల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కేసులో ధర్మ తండాకు చెందిన బానోతు నరేష్, బానోతు సురేష్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. నిషేధిత గుడుంబా తయారీ, విక్రయాలు, బెల్లం అక్రమ రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య రక్షణే లక్ష్యంగా గుడుంబా నిర్మూలన చర్యలు నిరంతరం కొనసాగుతాయని ఎస్సై చిర్ర రమేష్ బాబు స్పష్టం చేశారు.

# గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి: రామన్నపేట ఎసీడీపీవో సమీరా



**తొలి అక్షరం/రామన్నపేట మే 25:** గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని రామన్నపేట ఎసీడీపీవో సమీరా అన్నారు. రామన్నపేట మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ సి డి పి ఓ సమీరా గర్భిణీలు, బాలింతలకు న్యూట్రిషన్ పై అవగాహన కల్పించారు. గర్భవతులు బాలింతలు ఆరోగ్య సూచనలు పాటించాలని సూచించారు. అనంతరం తల్లులకు ఫుడ్ పోటీలు నిర్వహించారు. అనంతరం ఆరోగ్య కార్యకర్తలు ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ హేమలత, ఏఎన్ఎంలు సాదియా, మంజుల, అంగన్వాడి టీచర్లు, ఆశాలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.




# భవన నిర్మాణ కార్మికులకు 50సం. నిండిన వారికి పింఛన్ అందివ్వాలి

**• కార్మికుల సమస్యలు పరిష్కరించాలి • భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గొరిగే సోములు**

**తొలి అక్షరం/రామన్నపేట మే 25:** భవన నిర్మాణ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రామన్నపేటలోని సీఐటీయు మండల కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గొరిగే సోములు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా అందాల్సిన సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను వెంటనే మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాద బీమా, పెన్షన్, ప్రసూతి సహాయం, పిల్లల విద్యా సహాయం వంటి పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు జారీ ప్రక్రియను సులభతరం చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, పనిలో ప్రమాదాలు జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు తగిన పరిహారం అందించాలని అన్నారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వంగాల మారయ్య, కార్యదర్శి బుడ్డ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు గాదె కృష్ణ, నాయకులు నూనె అంజయ్య, జింక కుమార్, జుంపాలా మహేష్, మేడి కిరణ్,, చెరుకు కిరణ్, బుడ్డ శ్రీకాంత్, కక్కిరేణి రాము, కోయపురి బిక్షం, కొల్లూరి నాగరాజు పాల్గొన్నారు.

# మే 23న “పెద్ద నాగారం అక్రమ ఇటుక బట్టీ కలకలం” వార్త వచ్చినా స్పందించని అధికారులు

**ఇప్పుడు చెరువుల గర్భాన్నే కొల్లగొడుతున్న మట్టి మాఫియా!**

**మట్టి తల్లి విలవిలలాడుతోంది..**

**చెరువుల గర్భాన్ని చీల్చేస్తున్న అక్రమ దందా.. కోట్లలో మట్టి వ్యాపారం!**





**తొలి అక్షరం/నర్సింహులపేట, మే 25:** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. మే 23న “పెద్ద నాగారం వద్ద అక్రమ ఇటుక బట్టీ కలకలం” అంటూ వెలుగులోకి వచ్చిన వార్తను అధికారులు పట్టించుకోక పోవడంతో, ఇప్పుడు చెరువుల గర్భాన్నే కొల్లగొట్టే స్థాయికి అక్రమ దందా విస్తరించిందని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రకృతి ప్రసాదించిన చెరువులను అక్రమార్కులు యథేచ్ఛగా తవ్వేస్తూ, సారవంతమైన ఒండ్రుమట్టిని జేసీబీలతో భారీగా వెలికితీసి ఇటుక బట్టీలకు తరలిస్తున్న దృశ్యాలు మండల వ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి. పెద్దనాగారం ముత్యాలమ్మ చెరువు, జయపురం అక్కిరాల చెరువు, నర్సింహులపేట పెద్దచెరువు, వంతాడుపల, చిల్లంచెర్ల గ్రామాల పరిధిలోని పలు చెరువులు ప్రస్తుతం మట్టి మాఫియాకు కేంద్రాలుగా మారినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.రాత్రింబవళ్లు భారీ జేసీబీలతో చెరువుల గర్భాన్ని చీల్చేస్తూ, రోజుకు 100 నుంచి 500 వరకు ట్రాక్టర్ల ద్వారా మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ఇప్పటికే వేల ట్రిప్పుల మట్టిని బట్టీల వద్ద డంపులుగా నిల్వ చేసినట్లు సమాచారం. ఒక్కో ట్రాక్టర్ మట్టికి రూ.500 నుంచి రూ.600 వరకు చెల్లిస్తూ కోట్ల రూపాయల అక్రమ వ్యాపారం సాగుతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చెరువుల కింద సాగు చేసుకునే రైతులకు ఉపయోగ పడాల్సిన సారవంతమైన జిగుట మట్టి ఇప్పుడు వ్యాపార వస్తువుగా మారిపోవడం రైతాంగాన్ని కలవరపెడుతోంది. చెరువుల లోతు దెబ్బతినడంతో భవిష్యత్తులో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతుందని, దీనివల్ల భూగర్భ జలాలు కూడా ప్రభావితమయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు సమన్వయంతో చెరువులను కాపాడాల్సిన సమయంలో పూర్తిగా మౌనం వీడకపోవడంపై మండల ప్రజలు మండిపడుతున్నారు. “అనుమతులు ఇవ్వలేదు” అని అధికారులు చెబుతున్నప్పటికీ, ఇంత పెద్ద ఎత్తున మట్టి తరలింపు జరుగుతుంటే అధికార యంత్రాంగానికి తెలియకుండా ఎలా సాధ్యమవుతుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.మే 23న అక్రమ ఇటుక బట్టీల అంశంపై వార్తలు వచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇప్పుడు మట్టి మాఫియా మరింత రెచ్చిపోయిందని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చెరువుల అక్రమ తవ్వకాలపై ప్రత్యేక విచారణ చేపట్టి, మట్టి మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.


తొలి అక్షరం
మా అక్షరమే మీ ఆయుధంగా
E-PAPER www.tholiaksharam.com
తెలుగు దినపత్రిక

## పెద్ద నాగారం వద్ద అక్రమ ఇటుక బట్టీ కలకలం..!

**మూడు గ్రామాల మట్టితో దందా కొనసాగింపు..?**

**అనుమతుల్లేక పొగలు కక్కుతున్న బట్టీపై ప్రజల్లో ఆందోళన**

**మైనింగ్, కాలుష్య శాఖల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి**

తొలి అక్షరం/నర్సింహులపేట పేట, మే 23 : నర్సింహులపేట మండల పరిధిలోని పెద్ద నాగారం స్టేజి సమీపంలో భారీ ఎత్తున అక్రమ ఇటుక బట్టీ నిర్వహణ జరుగుతోందనే ఆరోపణలు స్థానికంగా సంచలనంగా మారాయి. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఇటుకల తయారీ చేపడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన శ్రీను అనే వ్యక్తి స్థానిక భూములను లీజుకు తీసుకుని ఈ బట్టీ నిర్వహిస్తున్నట్లు సమాచారం.ఇటుకల తయారీ కోసం నర్సింహులపేట చిలంచెర్ల, పెద్ద నాగారం గ్రామాల పరిధిలోని భూముల నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తూ, ఎలాంటి మైనింగ్ అనుమతులు లేకుండానే భారీగా తవ్వకాలు చేపడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారానికి కొందరు ప్రభావశీలులు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు కూడా గ్రామాల్లో చర్చనీయాంశమయ్యాయి.ఇటుకల కాల్చే ప్రక్రియలో పెద్ద మొత్తంలో కట్టెలు, బొగ్గు వినియోగించడం వల్ల చుట్టుపక్కల ప్రాంతాలు దట్టమైన పొగతో కమ్ముకుంటున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, పంట పొలాలపై బూడిద పేరుకుపోవడంతో దిగుబడులు తగ్గుతున్నాయని రైతులు వాపోతున్నారు.నిబంధనల ప్రకారం ఇటుక బట్టీ నిర్వహణకు రెవెన్యూ శాఖ, గనులు మరియు భూగర్భ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, గ్రామ పంచాయతీ నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. భూమి మార్పిడి అనుమతి, మట్టి తవ్వకాలకు రాయల్టీ చెల్లింపు, కాలుష్య నియంత్రణ అనుమతులు, ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి. అయితే ప్రస్తుతం కొనసాగుతున్న బట్టీకి సంబంధించి ఎలాంటి అనుమతులు ఉన్నాయనే విషయంపై స్పష్టత లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది.మండల కేంద్రానికి సమీపంలోనే ఇంత పెద్ద ఎత్తున కార్యకలాపాలు కొనసాగుతున్నా సంబంధిత శాఖ అధికారులు స్పందించకపోవడంపై గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అక్రమ ఇటుక బట్టీపై తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**“గ్రామాల మట్టిని దోచుకుంటే ఊరుకోం”**

పెద్ద నాగారం స్టేజి వద్ద అనుమతులు లేకుండా కొనసాగుతున్న ఇటుక బట్టీ కార్యకలాపాలపై వెంకటరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు గ్రామాల మట్టిని అక్రమంగా తరలిస్తూ రైతుల భూములను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బట్టీ నుంచి వెలువడుతున్న పొగతో ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే మైనింగ్, రెవెన్యూ, కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని బట్టీని సీజ్ చేయాలని వెంకటరెడ్డి హెచ్చరించారు.

www.tholiaksharam.com
24 May 2026 - Page 4

# నాణ్యమైన ఆహారం తీసుకోవాలి

- జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మే 25:** ప్రతి ఒక్కరు నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సూచించారు.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని గంగపుత్ర భవన్ లో స్త్రీ వారోత్సవాల సందర్భంగా న్యూట్రిషన్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్, కుకింగ్ పోటీలు, ఏఎంసీ చెకప్, తదితర కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పాల్గొన్నారుఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన మహిళలతో కలెక్టర్ మాట్లాడుతూ ఏఎంసీ చెకప్ గురించి వివరాలు అడిగి తెలుసుకుని అందుతున్న వైద్య సేవల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ నాణ్యమైన న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవాలని అందుబాటులో ఉన్న అవకాశాలన్నీ వినియోగించుకొని జంక్ ఫుడ్ ను తగ్గించాలని సూచించారు, కుకింగ్ పోటీలు ఏర్పాటు చేసి పాల్గొన్న మహిళలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ వార్డు కౌన్సిలర్లు బోళ్ల రాజు, పుచ్చకాయల సరిత, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాలక్ష్మి గ్రామీక సంఘం 15వ వార్షిక మహాసభ





**తొలి అక్షరం/దంతాలపల్లి మే 25:** దంతాలపల్లి మండల కేంద్రంలోని దుబ్బతండ, మేఘ్యతండ, రేఖ్యతండ పరిధిలోని శ్రీ మహాలక్ష్మి గ్రామైఖ్య సంఘం 15వ వార్షిక మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏపిఎం సంజీవరావు సార్ మాట్లాడుతూ సంఘాల బలోపేతం కోసం అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ జీవన్ సార్ సంఘాల ద్వారా అప్పు తీసుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించడం జరిగింది. వివోఎ వెన్నెల ఆడిట్ రిపోర్ట్ చదివి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీసీ భీముడు సార్,గ్రామ ఉపసర్పంచ్ రోజ, గ్రామ సంఘం అధ్యక్షురాలు దేవిలీ, కార్యదర్శి సక్కమ్మ, కోశాధికారి సేవిరి సంఘాల లీడర్లు సభ్యురాలు, మండల సమైక్య కంప్యూటర్ ఆపరేటర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..: కందిమల్ల గోపాల్ రెడ్డి సర్పంచ్ నీర్నంల





**తొలి అక్షరం/రామన్నపేట మే 25:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని మంచినీటి సమస్య ఉండకూడదు అని ముందస్తు చూపుతో గ్రామానికి చెందిన మంచినీటి బోరును గోగు.పాపులు బావి వద్ద ఉన్న గ్రామపంచాయతీ బోరును రిపేర్ చేయించడం జరిగినది.అనంతరం మాట్లాడుతూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గ్రామంలో త్రాగునీరు సమస్య సాగునీటికి సమస్య లేకుండా చూస్తానని తెలిపినారు. మాజీ సర్పంచ్ గంగుల వెంకటరెడ్డిగ్రామ ఉపసర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్ గ్రామపంచాయతీ సిబ్బంది ముత్యాల సాయిలు గ్రామ ప్రజలు ఆవుల. లక్ష్మీనారాయణ గోగు.పాపులు పాల్గొన్నారు

# మానవత్వాన్ని చాటుకున్న కౌన్సిలర్ నవీన్




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మే 25:** వార్డ్ కౌన్సిలర్ రేషపల్లి నవీన్ మానవత్వాన్ని చాటుకున్నారు. పురపాలక సంఘ పరిధిలోని 18 వ వార్డు లో గత కొన్ని సంవత్సరాలుగా బూడిది గడ్డ తండ దగ్గర ఫ్లైఓవర్ కింద చిత్తు కాయితాలు వేరుకుంటూ బ్రిడ్జి కింద ఉంటున్నటువంటి ఎస్.కె లతీఫ్ అను అతను సోమవారం మృతి చెందగా స్థానికులు గమనించి కౌన్సిలర్ రేషపల్లి నవీన్ కు సమాచారం తెలుపగా తక్షణమే వెళ్లి స్థానికులు కౌన్సిలర్ పోలీసు వారికి సమాచారం ఇవ్వగా ఎస్సై శివరామకృష్ణ వచ్చి తన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంబులెన్స్ రాగానే కౌన్సిలర్ నవీన్ మురళి..నరేష్ ఆర్ శ్రీను రమేష్ ప్రవీణ్ సంతోష్ బాలాజీ.మృతదేహాన్ని అంబులెన్స్ లోకి ఎక్కించారు. అంతేకాకుండా తనకు సంబంధించిన వారి వివరాలు కూడా తెలుసుకునే ప్రయత్నంలో కౌన్సిలర్ తో పాటు స్థానిక ప్రజలు మైనార్టీ కమిటీ సభ్యుడు నదీమ్ కూడా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.

# డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్‌కు కీలక బాధ్యతలు

**టీపీసీసీ డాక్టర్స్ సెల్ అడ్వైజర్‌గా నియామకంపై హర్షం**

**ప్రజా సేవకు దక్కిన గౌరవమని పేర్కొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహబూబ్ ఖాన్**



**తొలి అక్షరం/నర్సింహులపేట మే 25 :** డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ ను టీపీసీసీ డాక్టర్స్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ విభాగం అడ్వైజర్‌గా నియమించడం పట్ల నర్సింహుల పేట మండల కేంద్రంలోని రామన్న గూడెం గ్రామానికి చెందిన నర్సింహులపేట మైనార్టీ,మండల అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహబూబ్ ఖాన్ ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా రాంచంద్రునాయక్ ప్రత్యేక గుర్తింపు సాధించారని తెలిపారు. పార్టీ పట్ల నిబద్ధతతో పాటు ప్రజా సేవలో నిరంతరం కృషి చేస్తున్న నాయకత్వానికి ఈ కీలక బాధ్యతలు దక్కడం మహబూబాబాద్, డోర్నకల్‌కు గర్వకారణమన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రనాయక్ నాయకత్వంలో రాష్ట్రంలో వైద్య సేవలు మరింత బలోపేతం అవుతాయని, ప్రజలకు నాణ్య మైన ఆరోగ్య సేవలు చేరువయ్యే అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవు లు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

## ముఖ్యమంత్రిని కలిసిన మునూరుకాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి..



**తొలి అక్షరం/హైదరాబాద్, మే 25:** తెలంగాణ రాష్ట్ర మునూరుకాపు కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి, తనపై విశ్వాసం ఉంచి మునూరుకాపు కార్పొరేషన్ చైర్మన్ పదవి బాధ్యతలు అప్పగించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి శుభాకాంక్షలు తెలియజేసి, మునూరుకాపు సామాజిక వర్గ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్పొరేషన్ ద్వారా అమలు చేసే సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా చిత్తశుద్ధితో పనిచేయాలని సీఎం పేర్కొన్నారు.

# బ్యాంకు రుణాల ద్వారా తన జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలి





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మే 25:** బ్యాంకు రుణాల ద్వారా తమ జీవనోపాధిని మెరుగుపరుచుకోవచ్చునని పురపాలక సంఘ కౌన్సిలర్ లు రేషపల్లి నవీన్, నరేష్లు అన్నారు. సోమవారం పురపాలక సంఘ పరిధిలోని 17వ వార్డు హౌసింగ్ బోర్డ్ కమిటీ హాల్ నందు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా డ్వాక్రా సంఘాల సమావేశం ఆర్ పిలు..జహర.. శ్యామల ఇద్దరికి సంబంధించిన గ్రూప్ సభ్యుల సమావేశానికి 17, 18 వార్డుల కౌన్సిలర్లను నరేష్.. నవీన్..సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆహ్వానించగా సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ డ్వాక్రా గ్రూప్ల ద్వారా మహిళల జీవనోపాధిని పెంపొందించుకోవడంలో ముఖ్యపాత్ర పోషిస్తూ బ్యాంకు నుండి వచ్చే లోన్ల ద్వారా వారి జీవనోపాధి ఇతర సమస్యలను పరిష్కరించుకుంటున్నారన్నారు ఈ సందర్భంగా కౌన్సిలర్లను శాలువతో సన్మానించి సీనియార్టీ ప్రకారం ఆర్పీలు. డ్వాక్రా గ్రూప్ సభ్యులకు బహుమానాలు అందజేశారు.

# అమ్మవారి ఆశీర్వాదం పొందిన దైద రవీందర్





**తొలి అక్షరం/రామన్నపేట మే 25:** నకిరేకల్ మండలం లితాటికల్ గ్రామంలో ఆత్మీయ యాదవ సంఘం సభ్యులైన యాదవ సోదరుల ఆహ్వానం మేరకు అత్యంత వైభవంగా నిర్వహించిన లిశ్రీ శ్రీ గంగదేవమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలో తాటికల్ కాంగ్రెస్ పార్టీ గ్రామాశాఖ అధ్యక్షుడు వెంకటేష్ , భీమనబోయిన పెద్ద లింగయ్య, చిన్న లింగయ్య యాదవ్,జానయ్య ,రమేష్ యాదవ్,భీమనబోయిన రామలింగం, నోముల రామలింగం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లిరోజు శుభాకాంక్షలు తూర్పాటి శ్రీకాంత్ దంపతులకు...

**• మీ దంపతులకు ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి**



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 25:** ఒక్కటైన రెండు మనసులకు మూడు ముళ్ల బంధం వేసి నాలుగు దిక్కులు మీ తోడై నడవగా పంచ భూతాలు పల్లకి కాగా ఆరు జన్మలకు తోడుంటావంటు ఎడడుగులు వేయగా అష్ట దిక్పాలకులు ఆశీర్వందించగా నవ గ్రహాలు నేలపై ఉన్న ఈ పచ్చని పెళ్లి పందిరి సాక్షిగా, పది కాలాల పాటు కలిసి ఉండాలి మీరు పదిమంది మెచ్చుకునేలా ఉండాలి అని మనస్పూర్తిగా కోరుకుంటూ పెళ్లిరోజు శుభాకాంక్షలు బావ మరియు చెల్లెమ్మ గారి దంపతులకు మరోసారి ఎన్ని సంవత్సరాలు గడిచినా చెదరని మీ అనుబంధం ఇలాగే ఉండాలని కోరుకుంటూ మీ దంపతులకు హృదయ పూర్వక పెళ్లి రోజు శుభాకాంక్షలు

## గ్రామ అభివృద్దే లక్ష్యం: సర్పంచ్ బాలు నాయక్



**తొలి అక్షరం/నర్సింహులపేట,మే 25 :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం వంతడపల గ్రామంలో సోమవారం వెలుగు ఆఫీస్ (వీవో) నిర్మాణానికి గ్రామ సర్పంచ్ మాలోతు బాలునాయక్ కొబ్బరికాయ కొట్టి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాలు నాయక్ మాట్లాడుతూ, మన గ్రామం మన అభివృద్ధి అనే సంకల్పంతో వంతడపల గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమారాణి, సి సి రమణమ్మ, సి ఏ శశిరేఖ, వివో అధ్యక్షురాలు అలువాల రేణుక, సుజాత, వెంకటలక్ష్మి, వార్డు సభ్యులు లింగమ్మ గ్రామ పెద్దలు బోళ్ల సంజీవరెడ్డి, పోలోజు శ్రీనివాస చారి, గ్రామ ప్రజలు, నాయకులు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జై భారత్ జై భీమ్

**హర్యానాకు చెందిన అడ్వకేట్ సునీల్‌కు మనస్పూర్తిగాఅభినందనలు**

**షాద్నగర్ సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఇప్పలపల్లి దర్శన్ మాదిగ & వాటర్ రాజు..**




**తొలి అక్షరం/షాద్ నగర్, మే 25:** తమిళనాడు సీఎం దళిత ముద్దుబిడ్డ విజయ్ దళపతిని కలవడానికి హర్యానా నుంచి పాదయాత్ర చేసుకుంటూ విజయ్ దళపతిని కలవడానికి బయలుదేరిన హరియానకు చెందిన అడ్వకేట్ సునీల్ రాజ్ హర్యానా నుంచి తమిళనాడుకు పాదయాత్ర చేస్తున్న అడ్వకేట్ సునీల్ ను చూసి విజయ దళపతిని కలవడానికి పాదయాత్ర చేస్తున్న హర్యానా సునీల్ ని అభినందించిన షాద్ నగర్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఇప్పలపల్లి దర్శన్ షాద్ నగర్ కి చెందిన వాటర్ రాజు పాదయాత్రను చూసి అభినందనలతో విజయ్ దళపతిని విజయవంతంగా కలుసుకోవాలని మనస్పూర్తిగా కోరుకుని అభినందనలు తెలిపి వచ్చిన సహాయం చేసి విజయవంతానికి విజయోత్సవం జెండా షాద్ నగర్ వాసులు.. విజయ్ దళపతి ఎంతో అభిమానం నాయకుడు అని కలవడానికి హర్యానా నుంచి తమిళనాడు వరకు పాదయాత్ర చేసి తనను కలుసుకోవాలని హర్యానాకు చెందిన జిందూ డిస్టక్ వాసి అయిన సునీల్ అడ్వకేకు ఘనంగా విజయోత్సవం కావాలని మనస్ఫూర్తి అభినందించారు.

## కష్టాల్ని జయించిన జయమ్మసోమయ్య దంపతులు

**ఉపాధి హామీ పథకంతో పశువుల షెడ్ నిర్మాణం.. జీవితంలో కొత్త ఆశలు**

**గ్రామంలోనే ఉపాధి దొరకడంతో వలస కూలీ జీవితం నుంచి బయటపడ్డామని ఆనందం**






**తొలి అక్షరం/నరసింహుల పేట మే 25:** నేటి కాలంలో పశుపోషణ పేద కుటుంబాలకు, రైతులకు, కూలీలకు ప్రధాన ఆదాయ వనరుగా మారుతోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల షెడ్ల నిర్మాణానికి అవకాశం కల్పించడం గ్రామీణ కుటుంబాలకు ఎంతో మేలు చేస్తోందని మహబూబాబాద్ జిల్లా నరసింహుల పేట మండలానికి చెందిన జయమ్మసోమయ్య దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. జీవితాంతం కూలి పనులే ఆధారంగా బతికిన తమకు ఎన్నో కష్టాలు ఎదురయ్యాయని, ఒకప్పుడు పని కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని వారు తెలిపారు. మండుటెండల్లోనూ కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించామని, ఇప్పుడు గ్రామంలోనే ఉపాధి దొరకడం తమకు ఎంతో ఊరటనిచ్చిందన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) కింద పశువుల షెడ్ నిర్మాణానికి ప్రభుత్వం సహాయం అందించడం వల్ల తమ జీవనోపాధికి మరింత బలం చేకూరిందని పేర్కొన్నారు. “మా జీవితంలో ఎన్నో కష్టాలు చూశాం. తల్లిదండ్రులు కూడా కూలి పనులే చేసి మమ్మల్ని పెంచారు. ఇప్పుడు ప్రభుత్వం అందిస్తున్న పథకాల వల్ల కొంత స్థిరత్వం వచ్చింది. పశువుల షెడ్ పూర్తయితే పశువులను సురక్షితంగా ఉంచుకోవడంతో పాటు పాల ఉత్పత్తి ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది” అని జయమ్మసోమయ్య తెలిపారు. ఒకప్పుడు రోజువారీ కూలి కోసం వలస వెళ్లిన తమలాంటి కుటుంబాలకు ఇప్పుడు గ్రామాల్లోనే ఉపాధి దొరకడం వల్ల వలసలు తగ్గుతున్నాయని వారు అభిప్రాయపడ్డారు. పేద కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకుని వాటిని సద్వినియోగం చేసుకుంటే ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా అందుతున్న సహాయం పేదల జీవితాల్లో మార్పు తీసుకొస్తోందని, ఇలాంటి పథకాలు మరింత విస్తరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్‌కు ఘన సత్కారం

**శాలువాతో సన్మానం చేసి పుష్పగుచ్ఛం అందజేసిన బొడ్డు అశోక్, మునిగంటి కుమార్, తూళ్ళ నీతిన్**

**ఉన్నత విద్యాభివృద్ధి గ్రామీణ యువత భవిష్యత్ ఆధునిక విద్యా సంస్కరణలపై విస్తృత చర్చ**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో మే 25:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్‌ను నెల్లికుదురు మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బొడ్డు అశోక్, మునిగంటి కుమార్, తూళ్ళ నీతిన్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానం చేసి పుష్పగుచ్ఛం అందజేస్తూ విద్యా రంగంలో ఆయన చేస్తున్న సేవలను అభినందించారు. ఈ ఆత్మీయ భేటీలో రాష్ట్రంలోని ఉన్నత విద్యా వ్యవస్థ, గ్రామీణ ప్రాంత విద్యార్థుల భవిష్యత్, ఆధునిక విద్యా విధానాలు, యువతలో నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానంతో విద్యలో వస్తున్న మార్పులు, ఉపాధి అవకాశాలకు అనుగుణంగా విద్యా సంస్కరణలు వంటి పలు కీలక




అంశాలపై విస్తృతంగా చర్చించారు. సీనియర్ జర్నలిస్ట్ బొడ్డు అశోక్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా విద్యా రంగంలో వేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయని, ఆ మార్పులకు అనుగుణంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులను సిద్ధం చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ సామర్థ్యాలను పెంపొందించే విధంగా విద్యా వ్యవస్థ రూపుదిద్దుకోవాలని అభిప్రాయపడ్డారు. ప్రత్యేకంగా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య అందుబాటులోకి రావాలని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆధునిక సదుపాయాలతో కూడిన విద్యా వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. యువతలో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి సరైన మార్గదర్శకత్వం అందిస్తే దేశ భవిష్యత్ మరింత బలపడుతుందని అన్నారు. ఇక విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలను దృష్టిలో ఉంచుకొని సాంకేతిక విద్య, డిజిటల్ పరిజ్ఞానం, పరిశోధనాత్మక ఆలోచనలపై దృష్టి సారించాలని సూచించారు. ఉన్నత విద్య కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా సమాజాభివృద్ధికి దోహదపడే దిశగా ఉండాలని పేర్కొన్నారు. ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్ కూడా రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో చేపడుతున్న పలు సంస్కరణలు, విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. యువత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి సమాజంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు

## అట్టహాసంగా మున్సిపల్ కోఆప్షన్ మెంబర్‌ల ప్రమాణ స్వీకార కార్యక్రమం

**• కో ఆప్షన్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన వావిలాల సుజీవన్, ఖదీర్, గిద్దలూరు ఉషా రాణి, శ్రీలత శ్రీశైలం • కోఆప్షన్ సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించిన మున్సిపల్ కమిషనర్ సునీత • హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి • కోఆప్షన్ సభ్యుల ప్రమాణ స్వీకారానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్, కౌన్సిలర్లు • సుదీర్ఘకాలం తర్వాత ఒక సీనియర్ నాయకుడికి దక్కిన గౌరవం • మున్సిపల్ కోఆప్షన్ మెంబర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన వావిలాల సుజీవన్**







**తొలి అక్షరం/షాద్ నగర్, మే 25:** షాద్ నగర్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక దాదాపు ఆరు నెలల నుంచి ఊరిస్తూ వచ్చింది ఎట్టకేలకు సోమవారం సభ్యుల ప్రమాణ స్వీకారానికి షాద్నగర్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయం వేదికగా మారింది షాద్నగర్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులుగా సీనియర్ నాయకులు వావిలాల సుజీవన్, ఖదీర్, గిద్దలూరి ఉషారాణి, శ్రీలత శ్రీశైలం గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతకుముందు జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఓటింగ్ ప్రక్రియను ముగించుకొని మున్సిపల్ కార్యాలయానికి వచ్చారు నలుగురు కో ఆప్షన్ సభ్యుల చేత కమిషనర్ సునీత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ శాసనసభ్యులు చౌలపల్లి ప్రతాపరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి హాజరయ్యారు. సభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో కో ఆప్షన్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ముఖ్యంగా షాద్నగర్ మున్సిపాలిటీలో ప్రాతినిధ్యం వహించాలనే ఉద్దేశంతో ఒక జనరల్ ఒక బీసీ ఇద్దరు మైనార్టీలకు అవకాశం కల్పించాలని ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందనీ ఇది ఒక సాంప్రదాయం ఈ ప్రజాస్వామ్య ప్రభుత్వంలో అందరికీ అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈరోజు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన షాద్నగర్ మున్సిపల్ ఓటర్ మహాశయులకు మరియు మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నికైన మా సభ్యులందరి తరపున డైరెక్ట్ గా ఇన్ డైరెక్ట్ గా కాంగ్రెస్ కౌన్సిలర్ల విజయానికి బాసటగా నిలిచి చేయూతనందించినందుకు వారి గెలుపుకు కృషి చేసినందుకు కృతజ్ఞతగా ఈ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ముఖ్యంగా ఈ గెలుపుకు సహకరించిన మున్సిపల్ చైర్మన్ కు మరియు వైస్ చైర్మన్ కు అలాగే మున్సిపల్ కౌన్సిలర్లు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాననీ కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన ప్రతి కౌన్సిలర్ కూడా వారి వారి వార్డుల్లో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని వారి సమస్యలను తెలుసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కొత్తగా ఎన్నికైన మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు కూడా ఎన్నికైన కౌన్సిలర్లకు సహకరిస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. అలాగే మున్సిపల్ కమిషనర్ కు అపూర్వ అనుభవం ఉంది మున్సిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేయాలనే ఆమె దృఢ4నిశ్చయంతో ఉందే అదేవిధంగా ఉద్యోగరీత్యా పరిపాలనలో ఎన్ని సమస్యలు వచ్చినా వాటిని అధిగమించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు ఎప్పటికప్పుడు షాద్నగర్ మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగమై పని చేస్తున్నారు ఇలాంటి కమిషనర్ ఉండడం మన అదృష్టం అయితే సమస్యల పరిష్కారంలో భాగంగా మీకేమైనా సమస్యలు ఎదురైతే మున్సిపల్ చైర్మన్ మరియు కమిషనర్లతో మాట్లాడి ఆ సమస్యల పరిష్కారానికి వారి సహకారం తీసుకోవాలని కోరుతున్నానని అన్నారు. మన మధ్యలో ఏవైనా చిన్న చిన్న సమస్యలు వచ్చినా వాటి మనందరం చర్చించి వాటిని పరిష్కరించుకోవాలని భేదాభిప్రాయాలు లేకుండా అభివృద్ధికి ఆటంకం కలగకుండా ప్రతి ఒక్క కౌన్సిలర్ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్లు సహకరించి షాద్నగర్ మున్సిపల్ అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నానని అన్నారు. మనమందరం అందరి సభ్యులను కలుపుకొని పోయి పని చేయాలనే ఉద్దేశంతోనే ఉన్నాం కానీ కొందరు మనం ఎంత గౌరవించినా మన గౌరవాన్ని వాళ్ళు తిరస్కరిస్తున్నారు అయినా అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం. మనకు ప్రజల మద్దతు ఉంది మనకు మంచి మెజారిటీ ఉంది షాద్నగర్ మున్సిపాలిటీ ముందు ముందు మరింత అభివృద్ధి చేసుకోవాలని ప్రతి మున్సిపల్ కౌన్సిలర్ ను కోరుకున్నానాని అన్నారు. కొత్తగా ఎన్నికైన మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మాట్లాడుతూ వావిలాల సుజీవన్ మాట్లాడుతూనన్ను నమ్మి నాకు కో ఆప్షన్ సభ్యులుగా అవకాశం ఇచ్చిన గౌరవ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నకు మరియు మున్సిపల్ కౌన్సిలర్లు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ముఖ్యంగా నేను ఎందరో ఎమ్మెల్యేల దగ్గర పని చేశాను అన్ని విధాల వారికి సహాయం చేశాను కానీ నన్ను ఎవరు గుర్తించి ఏ పదవిని కట్టబెట్టలేదు కానీ నేను ఎలాంటి పని చేయకపోయినా నన్ను గుర్తించి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించిన వీర్లపల్లి శంకరన్నను నా జన్మలో మర్చిపోను నా జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. నా మున్సిపల్ కోఆప్షన్ ఎన్నికకు సహకరించిన మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ కు మున్సిపల్ కౌన్సిలర్లందరికీ మరొక్కసారి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. మున్సిపల్ కమిషనర్ సునీత, షాద్నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, చింటూ ప్రతాపరెడ్డి, మరియు పలు వార్డులకు చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో తాగునీటి సమస్యకు పరిష్కారం

**• కౌన్సిలర్ రిజ్వానా ముబారక్ అలీ ఖాన్**

**• కొత్త బోర్‌వెల్ మోటార్ ఏర్పాటు**

**తొలి అక్షరం/షాద్ నగర్,మే 25:** షాద్‌నగర్ మున్సిపల్ 13వ వార్డులో తాగునీటి సమస్యకు స్థానిక నాయకులు వెంటనే స్పందించారు. వార్డు కౌన్సిలర్ రిజ్వానా ముబారక్ అలీ ఖాన్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముబారక్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో బోర్‌వెల్ మరమ్మత్తు పనులు చేపట్టి కొత్త మోటార్‌ను ఏర్పాటు చేశారు. గత కొన్ని రోజులుగా బోర్‌వెల్ మోటార్ సరిగా పనిచేయకపోవడంతో స్థానిక ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం గుర్తించిన వెంటనే నాయకులు చర్యలు తీసుకుని మరమ్మత్తు పనులు చేపట్టించారు. అనంతరం కొత్త మోటార్‌ను అమర్చి నీటి సరఫరాను పునరుద్ధరించారు. తాగునీటి సమస్య తీరడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రజా సమస్యపై వెంటనే స్పందించి పరిష్కారం చూపిన వార్డు కౌన్సిలర్ రిజ్వానా ముబారక్ అలీ ఖాన్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముబారక్ అలీ ఖాన్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని నాయకులు తెలిపారు.



